# ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన తేది.26-08-2024

**గంజాయి కేసులలో 11 మంది నిందితుల అరెస్ట్, వారి వద్ద నుండి 23.5 కే.జి ల గంజాయి ని మరియు 2.60 లక్షల విలువ గల దొంగ సొత్తు స్వాధీనం చేసుకున్న ఎస్.టి.ఆర్.జిల్లా "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకాతిరుమలరావు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి టాస్క్ ఫోర్స్ మరియు లా & ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. "యాంటి నార్కోటిక్ సెల్" ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రత్యేక బృందాలు గంజాయి విక్రయించే మరియు తరలించే వారిపై 35 కేసులు నమోదు చేసి 120 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 239 కె.జి.ల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ క్రమంలో "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు నగరంలోని వివిధ ప్రదేశాలలో అనుమానంగా తిరుగుతున్న 11 మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు23.5 కేజీల గంజాయిని మరియు వారి వద్ద నుండి దొంగిలించబడిన రెండు మోటార్ సైకిల్లు మరియు దుస్తులు ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితుల వివరాలు:

కొత్త పేట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం 370/2024 NDPS Act కేసులో

1. ఎస్. టి.ఆర్ జిల్లా కొత్తపేట చెందిన కొండ రమేష్ @ చిన్న చిచ్చా (25 సం.)
2. ఏలూరు జిల్లా నూజివీడు చెందిన గురవర్తి నాగరాజు(20 సం.)
3. ఏలూరు జిల్లా నూజివీడు చెందిన షేక్ సిద్దిక్ హుస్సేన్ భాష (21 సం.)
4. ఏలూరు జిల్లా చుడిమేళ్ల గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేష్(24 సం.)
5. ఎస్. టి.ఆర్ జిల్లా అజిత్ సింగ్ నగర్ కు చెందిన నేలటూరి ప్రవీణ్ (22 సం)

మరియు ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారు.

పటమట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.659/2024 NDPS Act కేసులో

6. ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా కు చెందిన సుమన్ బిసోయ్ (28 సం.)

7. ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా కు చెందిన సాగర్ జెనా (32 సం.)

8. కృష్ణా జిల్లా, గంగూరు కు చెందిన పటాన్ జియా ఖాన్ (20 సం.)

వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

వీరిలో ఐదుగురు వ్యక్తుల (సాగర్ జెనా, కొండారమేష్, గురవర్తి నాగరాజు, షేక్ సిద్దిక్, నేలటూరి ప్రవీణ్ ) పై గతంలో గంజాయి కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం కూడా సులభంగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశంతో ఒరిస్సా ఏజెన్సీ గ్రామాలలోని కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని తక్కువ డబ్బులకు సేకరించి వాటిని అధిక డబ్బులకు విజయవాడ తదితర ప్రాంతాల వారికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వీరిలో కొందరు ( కొండారమేష్, గురవర్తి నాగరాజు, షేక్ సిద్దిక్,మరియు ఒక మైనర్ బాలుడు ) కలసి వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ దొంగతనం చేసిన కేసులోనూ, ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక డ్యూక్ బైక్ కొట్టి లాక్కున్న కేసు లోనూ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు దొంగిలించిన కేసు లోను, జగ్గయ్య పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకబట్టల షాప్ లో బట్టలు దొంగిలించిన కేసు లోను నేరం చేసినట్లు తెలిపినారు. ఆయొక్క నేరాలులో దొంగిలించిన రెండు మోటార్ సైకిల్ ను మరియు బట్టలును వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగినది.

ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్థాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ మరియు Mail.ID ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475

- **Mail.ID: antinarcoticcell@vza.appolice.gov.in**